News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :170 | ఖమ్మం | బుధవారం, ఆగస్టు 7, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అర్హులు అందరికి ఇందిరమ్మ ఇళ్ళు





- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- హుజూర్ నగర్ పట్టణంలోని హౌసింగ్ కాలనీని పరిశీలించిన మంత్రి ఉత్తమ్
- హుజూర్‌నగర్ కాలనీలో 2,160 గృహాలు 3 నెలల్లో పంపిణీ..
- కేసీఆర్ డబుల్ బెడ్రూం పథకం ఒక అభూత కల్పన.

హుజూర్ నగర్, ఆగస్టు 6: తెలంగాణలో వచ్చే ఐదేళ్లలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని రామస్వామి గుట్టలోని హౌసింగ్ కాలనీని పరిశీలించిన అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా హౌసింగ్ రంగాన్ని గత బీఆర్ఎస్ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. 2 %దీఒఖ% హౌసింగ్ స్కీమ్ చుట్టూ ఒక హైప్ క్రియేట్ చేయబడిందని, వాస్తవానికి అది ఒక అభూత కల్పన మరియు బోలు వాగ్దానం అని నిరూపించబడింది. కెసిఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఇళ్లులేని ప్రజలను మోసం చేసిందని, వాటిని పంపిణీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన బలహీన వర్గాల ఇళ్ల ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిలిపివేసింది.హుజూర్‌నగర్ పట్టణంలో 2,160 యూనిట్లతో ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టును 2013-14లో తాను కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన విషయాన్ని ఉత్తమ్‌కుమార్ రెడ్డి గుర్తు చేశారు. “బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 10 సంవత్సరాలు ఆపేసిందని, . 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన వెంటనే, నేను ప్రాజెక్టులను పునరుద్ధరించి, పనులను వేగవంతం చేసానని అవి ఇప్పుడు అధునాతన దశలో ఉన్నాయని అన్నారు వచ్చే మూడు నెలల్లో 2,160 యూనిట్లను నిరాశ్రయులకు అందజేసే అవకాశం ఉంది.

వివరాలు 2లో..

# ఎస్‌బీఐ ఛైర్మన్‌గా తెలుగు తేజం

చల్లా శ్రీనివాసులు శెట్టి నియామకానికి కేంద్రం ఆమోదం



దేశంలోనే అతి పెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్‌గా తెలుగు వ్యక్తి చల్లా శ్రీనివాసులు శెట్టిని కేంద్ర ప్రభుత్వం మంగళవారం నియమించింది. బ్యాంకులో సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)

వివరాలు 2లో..

# సీఎం స్థాయి భద్రత అడుగుతున్నారు

తగినంత ఇస్తున్నా తగ్గించామనడం సరికాదు

బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా ఇస్తున్నాం

జగన్ తీరుపై హెూంమంత్రి అనిత మండిపాటు



సీకే న్యూస్ హైదరాబాద్ : 'మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు ఇవ్వాల్సినంత భద్రతను ఇచ్చాం. కాని ఆయన ముఖ్యమంత్రి స్థాయి భద్రత అడుగుతున్నారు. 980 మంది అంటే ఒక గ్రామ పంచాయతీలోని ఓటర్ల సంఖ్య. అంటే ఆ స్థాయి భద్రత అడుగుతున్నారు. ఇన్నేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని కోడికత్తి దాడి ఇప్పుడు గుర్తొచ్చిందా?' అని హెూంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. కోడికత్తి విచారణకు కోర్టు

వివరాలు 2లో..

# 15న చివరి విడత రుణమాఫీ

నగదు జమలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తాం

అభిప్రాయసేకరణ తర్వాతే రైతుభరోసా: మంత్రి తుమ్మల



సీకే న్యూస్ హైదరాబాద్ : చివరి విడత రుణమాఫీని ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆ రోజు ఖమ్మం జిల్లా వైరాలో గోదావరి జలాల విడుదల కార్యక్రమంతో పాటు.. రూ. 2 లక్షల వరకు రుణమాఫీని సీఎం ప్రారంభిస్తారని

వివరాలు 2లో..

# రాజధానికి దీటుగా వరంగల్



- ప్రగతి పనుల్లో అధికారులు చురుగ్గా పనిచేయాలి..
- ఈ నెలలోనే నర్సంపేటలో మెడికల్ కాలేజీ ప్రారంభం
- ఆగమశాస్త్ర ప్రకారం భద్రకాళి దేవస్థానం అభివృద్ధి
- సమీక్ష సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి

సీకే న్యూస్ హైదరాబాద్ : ఉమ్మడి వరంగల్ జిల్లా, నగర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, తదనుగుణంగా అధికారులు చురుగ్గా పనిచేయాలని ఆ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. వరంగల్ అభివృద్ధిపై సచివాలయంలో మంగళవారం దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. స్మార్ట్ సిటీ పనులు, భద్రకాళి దేవస్థానం అభివృద్ధి, మెగా టెక్స్‌టైల్ పార్కు, వరంగల్ ఎయిర్‌పోర్టు, నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సమీకృత గురుకుల పాఠశాలలు.. తదితర అంశాలపై చర్చించారు. హైదరాబాద్ నగరానికి దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని పొంగులేటి తెలిపారు. వరంగల్ ఇన్నర్,

వివరాలు 2లో..



# 'జలభాగ్య'నగరి

హైదరాబాద్ దాహార్తి తీర్చే మరో వనరు

గోదావరి రెండోదశ ప్రాజెక్టుకు పచ్చజెండా

మల్లన్నసాగర్ నుంచి 15 టీఎంసీల తరలింపు

రూ.5,560 కోట్ల కేటాయింపు

రెండేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళిక

సీకే న్యూస్ హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర వాసులకు శుభవార్త. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న గోదావరి ఫేజ్-2 తాగునీటి సరఫరా ప్రాజెక్టుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. సుమారు రూ.5,560 కోట్ల వ్యయంతో మల్లన్నసాగర్ నుంచి మరో 15 టీఎంసీల గోదావరి జలాలను రాజధానికి తరలించేందుకు అనుమతిస్తూ మంగళవారం పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చే రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలన్నది లక్ష్యం. మొత్తం వ్యయంలో 40 శాతం

వివరాలు 2లో..

# 'తెలంగాణ డ్రైవర్లూ.. ఏపీవారిపై మానవత్వం చూపండి'



ఉమ్మడి రాజధాని గడువు తీరగానే ఏపీ క్యాబ్ డ్రైవర్లు హైదరాబాద్‌లో ఉండకూ దదంటూ తెలంగాణవారు అడ్డుకోవడం సబబు కాదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రెండు వేల కుటుంబాల వేదన ఇందులో దాగుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజధాని పనులు మొదలుకాగానే ఇక్కడి డ్రైవర్లకు ఉపాధి మెరుగవుతుందన్నారు. అప్పటి వరకూ సాటి డ్రైవర్లను మానవతా దృక్పథంతో

వివరాలు 2లో..

# ఏపీలో యూట్యూబ్ అకాడెమీ

రాజధానిలోని మీడియా సిటీలో పెట్టుబడులకు ఆసక్తి

యూట్యూబ్ గ్లోబల్ సీఈఓతో సీఎం చంద్రబాబు ఆన్‌లైన్ సమావేశం




సీకే న్యూస్ హైదరాబాద్ : రాజధాని అమరావతిలోని మీడియా సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు, రాష్ట్రంలో యూట్యూబ్ ట్రైనింగ్ అకాడెమీ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. యూట్యూబ్ సంస్థ గ్లోబల్ సీఈఓ నీల్‌మోహన్, గూగుల్ సంస్థ ఆసియా పసిఫిక్ విభాగం (ఏపీఏసీ) అధిపతి సంజయ్ గుప్తాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక భాగస్వాములతో కలసి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, 'గ్రో విత్ గూగుల్' వంటి సర్టిఫికేషన్ ప్రోగ్రాంలు నిర్వహించడం తదితర అంశాలపై వారు చర్చించారు. అమరావతిలోని మీడియా సిటీలో యూట్యూబ్ కార్యకలాపాలు ప్రారంభించాలని, పెట్టుబడులు పెట్టాలని

వివరాలు 2లో..

# అర్హులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు..



- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యతనిస్తోందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ పథకం కింద ఒక్కో నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ల చొప్పున రూ.22 వేల కోట్లతో మొత్తం 4.5 లక్షల ఇళ్లను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ఇళ్లు 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫింగ్, వంటగది మరియు టాయిలెట్‌తో ఉంటాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ పథకానికి రూ.7,740 కోట్లు కేటాయించారు. ఇంకా, భూమిని కలిగి ఉన్న అర్హులైన వ్యక్తులకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుందని అన్నారు, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వర్గాలకు చెందిన వ్యక్తులు రూ. 6 లక్షలు అందుకుంటారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) వంటి కేంద్ర గృహ నిర్మాణ పథకాల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్, బీజేపీలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ప్రచారంపైనే దృష్టి సారిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని విశ్వసిస్తోంది. ఈ కారణంగానే లక్ష్యాల సాధనకు స్పష్టమైన గడువు విధించడంతో పాటు ప్రతి హామీని నెరవేర్చేందుకు తగినన్ని బడ్జెట్ కేటాయింపులు చేశామన్నారు.

అనంతరం హుజూర్ నగర్ పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ఐటీఐ కళాశాల ఏటీసీ సెంటర్ వర్క్‌షాప్ శంకుస్థాపన, క్రిస్టియన్ శ్మశాన వాటిక పనుల పరిశీలన, టౌన్‌హాల్, 100 పడకల ప్రభుత్వాసుపత్రి, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో టీయూఎఫ్‌ఐడీసీ పనులకు శంకుస్థాపన చేశారు.

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకుని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు న్యాయ, రాజకీయ పోరాటంలో విశేష సహకారం అందించిన ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు.

# పెట్టుబడుల విస్తరణ సులభతరం



హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ల సమాహారంగా ఉన్న తెలంగాణ రాజధానిలో దేశ భవిష్య త్తుకు చిరునామాగా నిలిచే అత్యాధునికమైన నాలుగో నగరాన్ని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాలుష్య రహితంగా దీన్ని తీర్చిదిద్దనున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ హబ్‌తో పాటు, మెడికల్, టూరిజం, స్పోర్ట్స్, సాఫ్ట్‌వేర్, ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ రాష్ట్ర అభివృద్ధితో పాటు పరిశ్రమలకు సిరుల పంట పండిస్తుందని అభిప్రాయపడ్డారు. న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ఫార్మా, ఐటీ, టెక్నాలజీ, ఈవీ, బయోటెక్, షిప్పింగ్ రంగాల్లో పేరొందిన కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్‌పర్సన్లు, సీఈవోలు పాల్గొన్నారు. తెలంగాణలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణను సులభతరం చేస్తామని సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. పరిశ్రమల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తామని ప్రకటించారు. అమెరికాలో ఉన్న వ్యాపారావకాశాలన్నీ తెలంగాణలోనూ ఉన్నాయని, చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేది తమ సంకల్పమన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణను పారిశ్రామిక క్లస్టర్లుగా విభజించి, అభివృద్ధి చేసేందుకు రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలు, తెలంగాణ చరిత్రపై సీఎం ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన పారిశ్రామికవేత్తలనుద్దేశించి మాట్లాడారు. 'తెలంగాణ సీఎం హోదాలో ఇది నా మొదటి అమెరికా పర్యటన. తెలంగాణ ఇప్పటికే సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్, ఫార్మా రంగాల్లో అగ్రగామిగా నిలిచింది. మిలియన్ల కొద్దీ కొవిడ్ వ్యాక్సిన్లను తయారు చేసి ప్రపంచానికి సరఫరా చేసింది. ప్రపంచ పారిశ్రామికవేత్తలంతా ఒకసారి తెలంగాణకు రావాలి. కలిసికట్టుగా గొప్ప భవిష్యత్తును నిర్మిద్దాం' అని పిలుపునిచ్చారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'తెలంగాణను చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలనేది సీఎం సంకల్పం. ప్రపంచంలోనే టాప్ టెన్ సిటీల్లో ఒకటిగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం' అని తెలిపారు.

### పెట్టుబడికి ముందుకొచ్చిన స్వచ్ఛ్ బయో

బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ 'స్వచ్ఛ్ బయో' తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది. త్వరలోనే 'సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్'ను నెలకొల్పనుంది. మొదటి దశలో దాదాపు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో ఇథనాల్ ప్లాంటు నిర్మించనుంది. దీనితో 250 మందికి ప్రత్యక్షంగా, మరో 250 మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబుతో స్వచ్ఛ్ బయో చైర్‌పర్సన్ ప్రవీణ్ పరిపాటి చర్చలు జరిపారు. స్వచ్ఛ్ బయోతో అంతర్జాతీయ భాగస్వామిగా ఉన్న 'సుగనిత్ బయో రెన్యువబుల్స్ కంపెనీ'.. బయోమాస్, సెల్యులోజ్ నుంచి జీవ ఇంధనాలు, జీవ రసాయనాలను ఉత్పత్తి చేసే పేటెంట్ పొందటంతో పాటు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేసింది.

### ఆర్సీసియం విస్తరణకు ఒప్పందం

టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన 'ఆర్సీసియం' కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సీఎం తదితరులతో ఈ కంపెనీ సీఈవో గౌరవ్ సూరి, ఇతర ప్రతినిధులు చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ కార్యాలయాన్ని విస్తరించనుంది. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది.

### హైదరాబాద్‌లో హెచ్‌సీఏ సామర్థ్య కేంద్రం

అంతర్జాతీయంగా పేరొందిన ఆరోగ్య సంరక్షణ సంస్థ 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' హైదరాబాద్‌లో ప్రపంచ సామర్థ్య (గ్లోబల్ కేపబిలిటీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని ప్రారంభించింది. కార్యకలాపాల విస్తరణ దిశగా కొత్త క్యాంపస్ కోసం 4 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఇటీవల లీజుకు తీసుకుంది. ఈ కంపెనీ ప్రతినిధులు సీఎం బృందంతో చర్చలు జరిపారు.

### 'ఎవర్‌నార్త్' ప్రతినిధులతో సీఎం భేటీ

వైద్యసేవల్లో గుర్తింపు పొందిన 'ఎవర్‌నార్త్ హెల్త్ సర్వీసెస్' కంపెనీ సీనియర్ ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో ఫార్మసీ, వైద్యరంగానికి ఉన్న ప్రాధాన్యాన్ని వివరించి.. పెట్టుబడులపై చర్చించారు. సీఎం వెంట అధికారుల బృందంలో సీఎస్ శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులు ఉన్నారు.

### అంధుల క్రికెట్ జట్టుకు సీఎం అభినందన

జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా.. లక్ష్య సాధనలో పట్టుదలను ప్రదర్శిస్తున్న భారత అంధుల క్రికెట్ పురుషుల జట్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. న్యూయార్క్‌లో తనను కలిసిన ఆ జట్టు సభ్యులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు.

# 15న చివరి విడత రుణమాఫీ

- మొదటి పేజి తరువాయి

మంత్రి వివరించారు. మంగళవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'గత ఐదేళ్లుగా రైతులు తీసుకున్న రుణాలకు సంబంధించిన ఖాతాల వివరాలను 32 బ్యాంకులు పంపించాయి. ఇప్పటివరకు రెండు విడతల్లో రూ. లక్ష, రూ.లక్షన్నర వరకు రుణమాఫీ వర్తింపజేశాం. సాంకేతిక కారణాల వల్ల రెండు విడతల్లో 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. చివరి విడత రుణమాఫీ తర్వాత కూడా ఎవరికైనా డబ్బులు జమ కాకపోతే.. వివరాలు సంబంధిత అధికారులకు సమర్పించాలి. అర్హులందరికీ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటాం.

### అసత్య ప్రచారాలు సరికాదు

రుణమాఫీపై రాజకీయ విమర్శలు, అసత్య ప్రచారాలు చేయడం సరికాదు. ఈ ఏడాది నుంచే పంటల బీమా కూడా అమలుచేస్తాం. 'రైతు భరోసా' పథకంపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోంది. రాష్ట్రానికి వానాకాలం సీజన్‌లో 6.49 లక్షల టన్నుల ఎరువులు రావాల్సి ఉండగా.. కేంద్రం 5.14 లక్షల టన్నులే పంపించింది. ఎరువులు, యూరియా పూర్తిస్థాయిలో పంపించాలని మరోసారి కోరుతూ కేంద్రమంత్రికి లేఖ రాస్తున్నాం' అని మంత్రి తుమ్మల వివరించారు.

### పక్షం రోజుల్లోగా మార్క్‌ఫెడ్ ఆడిట్

మార్క్‌ఫెడ్ 2023-24 ఆడిట్‌ను పక్షం రోజుల్లో పూర్తి చేయాలని, సకాలంలో ఆడిటింగ్ చేయకపోతే చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల తెలిపారు. మంగళవారం ఆయా సంస్థల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.

# 'జలభాగ్య'నగరి

- మొదటి పేజి తరువాయి

హడ్కో రుణం కింద ప్రభుత్వం సమకూర్చనుంది. మరో 60 శాతం మొత్తాన్ని పనులు చేపట్టే ఏజెన్సీ భరించాలి. తర్వాత ఈ నిధులను జలమండలి వడ్డీతో చెల్లిస్తుంది. ప్రస్తుతం గోదావరి నుంచి ఏటా 10 టీఎంసీలు (రోజుకు 172 మిలియన్ గ్యాలన్లు) ఎల్లంపల్లి నుంచి నగరానికి తరలిస్తున్న సంగతి తెలిసిందే. ఫేజ్-2 ద్వారా తరలించే నీటిలో 10 టీఎంసీలు నగర తాగునీటి అవసరాలకు.. మిగిలిన 5 టీఎంసీలు మూసీ ప్రక్షాళనతోపాటు జంట జలాశయాల పరిధిలోని ప్రాంతాలకు సరఫరా చేయనున్నారు.

### ప్రాజెక్టులో కీలకాంశాలు..

ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలు రోజుకు 750 మిలియన్ గ్యాలన్లు (ఎంజీడీ). వివిధ జలాశయాల నుంచి సుమారు 600 ఎంజీడీ మాత్రమే సరఫరా చేస్తున్నారు. 2050 నాటికి ఈ డిమాండ్ 1014 ఎంజీడీకి పెరగనుంది. గోదావరి రెండో దశ ప్రాజెక్టు ద్వారా మరో 170 ఎంజీడీ అదనంగా సరఫరా చేయనున్నారు.

గోదావరి నుంచి తరలించిన నీటిని శుద్ధి చేసేందుకు శామీర్‌పేట, గండిపేట, రాజేంద్రనగర్ వద్ద భారీ శుద్ధి కేంద్రాలు (డబ్ల్యూటీపీ) నిర్మించనున్నారు. పంప్‌హౌస్‌లు, విద్యుత్తు ఉపకేంద్రాలు ఇందులో భాగంగా ఉంటాయి.

# ఏపీలో యూట్యూబ్ అకాడెమీ

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబు చేసిన సూచనకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నీల్‌మోహన్, సంజయ్‌గుప్తాలతో సమావేశమవడం సంతోషాన్నిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబ్ అకాడెమీ ఏర్పాటు, కృత్రిమ మేధ వినియోగాన్ని ప్రోత్సహించడం, కంటెంట్ డెవలప్‌మెంట్, నైపుణ్యాభివృద్ధి, సర్టిఫికేషన్ కార్యక్రమాలపై స్థానిక భాగస్వాములతో కలసి పనిచేసేందుకు వారు ఆసక్తి కనబరిచారు. అమరావతిలోని మీడియా సిటీకి గూగుల్ సాంకేతిక సహకారం అందించేందుకు ఉన్న అవకాశాలపైనా చర్చించాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# 'తెలంగాణ డ్రైవర్లూ.. ఏపీవారిపై మానవత్వం చూపండి'

- మొదటి పేజి తరువాయి

చూడాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ మంగళవారం అర్జీలు స్వీకరించారు. ఆల్ ఇండియా పర్మిట్‌తో తెలంగాణ తాత్కాలిక పర్మిట్ తీసుకుని క్యాబ్‌లు నడుపుతున్న రాష్ట్రానికి చెందిన తమను అక్కడి డ్రైవర్లు అడ్డుకుంటున్నారని పలువురు పవన్ దృష్టికి తీసుకువచ్చారు. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు పరిధి అయిపోయిందంటూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటామని పవన్ హామీ ఇచ్చారు.

### అమెరికాలో విద్య అంటూ మోసం

మదనపల్లెకు చెందిన ఎం.ఆర్.లహరి అనే విద్యార్థిని ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లేందుకు కన్సల్టెన్సీని సంప్రదించారు. కన్సల్టెన్సీ నిర్వాహకుడు వెంకటరెడ్డి.. కొలంబస్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తామని తమ దగ్గర సుమారు రూ.30 లక్షలు వసూలు చేశారని తల్లితో కలిసి ఆమె ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పవన్.. అమెరికాలో ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలల సమాచారం, ఉన్నత విద్య కోసం ఇతర దేశాలకు వెళ్లేందుకు కావాల్సిన సూచనలు రాష్ట్ర విద్యార్థులకు అందేలా చూడాలని విదేశాంగ శాఖ మంత్రికి లేఖ రాయాలని నిర్ణయించారు.

తమ కుమార్తె నరాల బలహీనతతో బాధపడుతోందని, మెరుగైన వైద్యం అందించాలంటూ చిత్తూరు జిల్లాకు చెందిన రిషిత అనే బాలిక తల్లిదండ్రులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

తమ సమస్యలు వివరిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ వినతిపత్రం ఇచ్చారు.

# ఎస్‌బీఐ చైర్మన్‌గా తెలుగు తేజం

- మొదటి పేజి తరువాయి

ఈయనే. ప్రస్తుత చైర్మన్ దినేశ్ కుమార్ ఖారా ఈ నెల 28న పదవీవిరమణ చేయనుండగా, అదేరోజు శ్రీనివాసులు బాధ్యతలు చేపడతారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. శ్రీనివాసులు శెట్టి నియామకాన్ని ఆర్థికసేవల విభాగం ప్రతిపాదించగా.. అందుకు మంత్రివర్గ నియామకాల సంఘం (ఏసీసీ) ఆమోదం తెలిపినట్లు మంగళవారం ప్రభుత్వం పేర్కొంది.

### పీఓగా చేరి.. చైర్మన్ స్థాయికి ఎదిగి..

వ్యవసాయంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందిన శ్రీనివాసులు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్‌లో సర్టిఫైడ్ అసోసియేట్ కూడా. ఆయన తన వృత్తిజీవితాన్ని ఎస్‌బీఐలో 1988లో ఒక ప్రొబేషనరీ ఆఫీసర్(పీఓ)గా మొదలుపెట్టి.. ప్రస్తుతం ఆ బ్యాంకులోనే అత్యున్నత స్థానమైన చైర్మన్ స్థాయికి చేరారు. తెలంగాణలోని పెద్దపోతులపాడు గ్రామంలో (ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లా) జన్మించిన శ్రీనివాసులు.. ఎస్‌బీఐలో రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షించారు. కార్పొరేట్ రుణాలు, రిటైల్, డిజిటల్, అంతర్జాతీయ బ్యాంకింగ్‌లో ఆయనకు విశేష అనుభవం ఉంది. గతంలో భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన పలు టాస్క్‌ఫోర్స్‌లు, కమిటీలకు శ్రీనివాసులు ఆధ్వర్యం వహించారు. ఎస్‌బీఐ ఎండీగా రాణా ఆశుతోష్‌కుమార్ సింగ్‌ను ప్రభుత్వం నియమించింది. 2027 జూన్ 30 (పదవీవిరమణ వయసు) వరకు ఆయన ఈ స్థానంలో కొనసాగుతారు. ఎస్‌బీఐకి ఒక చైర్మన్, నలుగురు ఎండీలు ఉంటారు. ప్రస్తుతం సింగ్ డిప్యూటీ ఎండీగా ఉన్నారు.

# రాజధానికి దీటుగా వరంగల్

- మొదటి పేజి తరువాయి

ఔటర్ రింగ్ రోడ్లు, ఎయిర్‌పోర్ట్ కోసం చేపట్టే భూసేకరణలో రైతులకు సంతృప్తికరమైన సాయం అందించాలని అధికారులకు సూచించారు. స్మార్ట్ సిటీ పనులను డిసెంబరు 31లోగా పూర్తి చేయాలన్నారు. కాళోజీ కళాక్షేత్రం పనులను ఈ నెల 20కి పూర్తి చేయాలని, వచ్చే నెలలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి ఆగమశాస్త్ర నియమాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మాడవీధుల నిర్మాణంతో పాటు ఆలయం చుట్టూ రాతితో బేస్‌మెంట్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సంపేట వైద్య కళాశాలలో ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నందుకు వైద్యశాఖ అధికారులను మంత్రి అభినందించారు. ఈ నెల మూడో వారంలోనే కళాశాలను సీఎం ప్రారంభిస్తారని వెల్లడించారు. ఖమ్మం, వరంగల్ మధ్యలో చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కె.నాగరాజు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీఎం స్థాయి భద్రత అడుగుతున్నారు

- మొదటి పేజి తరువాయి

అన్నిసార్లు ఆహ్వానించినా.. ఏదో ఒక కారణం చెప్పి తప్పించుకున్నారే తప్ప ఎందుకు నిరూపించలేకపోయారు?' అని ప్రశ్నించారు. దాడిని ఈ రోజే ఎందుకు బయటకు తీసుకొస్తున్నారని నిలదీశారు. భద్రత కోసం కోర్టుకెళ్లారు కనుక కోర్టు ఏం చెబితే అదే వినండి. అంతేకాని ప్రభుత్వంపై బురద చల్లకండి. తాడేపల్లి ప్యాలెస్‌కు పెద్ద ప్రహరీ, వాటిపై విద్యుత్ తీగలు, బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఉండి కూడా జగన్‌కు 980 మంది రక్షణగా ఉన్నారు. వాటి గురించి మేం ఏం అనట్లేదు. కాని ఎన్డీయే ప్రభుత్వం భద్రత తీసేసిందనడం సరికాదు. జగన్ బయటకు వెళ్లినప్పుడు బుల్లెట్‌ప్రూఫ్ వాహనంతో పాటు ఇవ్వాల్సినంత భద్రత ఇస్తున్నాం. ఆయన చెబుతున్న మాటలు నిజం కాదు' అని అన్నారు. 'ముఖ్యమంత్రిగా చేసిన జగన్‌కు ప్రతిపక్ష హోదా రాదని తెలుసు. తెలియకుండానే గత ప్రభుత్వంలో ముగ్గురు ఎమ్మెల్యేలను గుంజుకుంటే ప్రతిపక్ష హోదా ఉండదని అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబును హెచ్చరించారా?' అని అనిత ప్రశ్నించారు.

### కోకొల్లలుగా వైకాపా బాధితులు

'వైకాపా ప్రభుత్వ హయాంలో భూ ఆక్రమణ, అక్రమ కేసుల బాధితులు కోకొల్లలుగా అర్జీలు ఇవ్వడానికి వస్తున్నారు. ఫిర్యాదుదారుల్లో 80 శాతం భూ బాధితులే. తమ భూములను వైకాపా నాయకులు కబ్జా చేశారని, లేకుంటే భూముల్లోకి వెళ్తుంటే అడ్డుకుంటున్నారని, దాడులు, హత్యలు చేస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. ఇలాంటి బాధితులను అప్పట్లో అధికారులు కూడా పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. మా హయాంలో న్యాయం జరుగుతుందని బాధితులు ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారు. పులివెందుల నియోజకవర్గం నుంచే ఈరోజు 4, 5 అర్జీలు వచ్చాయి. అక్కడ కూడా వైకాపా నాయకులు దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని వాపోతున్నారు. ఇవన్నీ సంబంధిత ఎస్పీలకు పంపించాం. బాధితులందరికీ న్యాయం చేస్తాం' అని భరోసా ఇచ్చారు.

## తిరుమల పాదయాత్రీకులకు అన్నదానం



పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు 6, సి కె న్యూస్. ఈ భూమండలంలో తిరుమల అతి పవిత్ర పుణ్యక్షేత్రం. అటువంటి తిరుమల మన చిత్తూరు జిల్లాలో ఉండడం మనందరి అదృష్టం. అటువంటి తిరుమలకు పాదయాత్ర చేయడం మహా అదృష్టం. అటువంటి పాదయాత్ర చేయువారికి భోజనం పెట్టడం పూర్వజన్మ సుకృతం.

వివరాలు ఇలా ఉన్నాయి.

పలమనేరు పట్టణానికి చెందిన, సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు ఈరోజు, బెంగళూరు నుండి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు, పలమనేరులో అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది.

తిరుమల పాదయాత్రీకులు మాట్లాడుతూ... ఈరోజు మధు గారి చేత అన్న ప్రసాదం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం అందరి మీద ఉండాలని పాదయాత్ర చేస్తున్నట్లు వారు తెలియజేశారు.

మధుమోహన్రావు మాట్లాడుతూ.... స్వామి వారి భక్తులకు సేవ చేసే భాగ్యం, అన్న ప్రసాదం పెంచిపెట్టే అదృష్టం నాకు కలగడం పూర్వజన్మ సుకృతం అని, ఈ సందర్భంగా, మధు తెలియజేశారు.

అన్నదానంతోపాటు, వాటర్ ప్యాకెట్లు బిస్కెట్ ప్యాకెట్లు భక్తులకు పంచి పెట్టినట్టు ఈ సందర్భంగా మధు తెలియజేశారు.

## పటాన్చెరు నుండి దౌల్తాబాద్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా.




సి కె న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం/ పటాన్ చెరు నుండి ఇంద్రేశం మీదుగా దౌల్తాబాద్ వెళ్ళే అర్ అండ్ బి రోడ్డు ను నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంద్రేషం దర్గా వద్ద రాస్తరోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వర్రావు మాట్లాడుతూ ఇంద్రే శం మీదుగా డౌల్తాబాద్ రోడ్డు ను విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈ ప్రాంతం లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని అన్నారు.గుంతలు పూడ్చక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంద్రేషం ప్రాంతం దాదాపు 40 కాలనీలు,అపార్ట్మెంట్లు ఇతర గృహ సముదాయాలతో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరియా అని అన్నారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించడం లేదని అన్నారు. పెద్ద పెద్ద ట్రక్కులు,అతి భారీ వాహనాలు,బస్సులు,ఆటోలు,ఇతర వాహనాలతో అనునిత్యం రద్దీగా ఉంటుంది అని అన్నారు.రోడ్డు విస్తరణ,గుంతలు గా ఉన్న రోడ్డు తో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అని అన్నారు.ఎంతో మంది అనారోగ్యాలకు గురి అవుచున్నారని అన్నారు.ఉద్యోగస్తులు, కార్మికులూ, ఇతర ప్రజలు,విద్యార్థులు వేలాది మంది పటాన్ చెరు వెళ్ళి హైద్రాబాద్ ప్రాంతాలకు వెళ్తుంటారని అన్నారు. ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని రోడ్డును విస్తరణ చేయాలని,గుంతలు గా ఉన్న రోడ్డు ను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జయకుమార్,ఎస్.సురేష్ కుమార్,రాము, జి.సురేష్కుమార్,నాగేంద్ర ప్రసాద్,వరప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నా

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు చేగుంటలో



సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 07 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )

ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి తెలంగాణ తొలి దశ ఉద్యమాన్ని ఊపిరి పోసి ఉద్యమ మార్గదర్శకుడు అయ్యారు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఈరోజు మండల కేంద్రమైన చేగుంటలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చేగుంట పట్టణ అధ్యక్షులు ఇరవై యాదగిరి మాజీ టెలికం బోర్డు మెంబర్ సోమ సత్యనారాయణ సీనియర్ నాయకులు జనరల్ సింగ్ పక్క దశరథ దాసరి సురేష్ స్వామి మురాడి స్వామి తిరువూరు సత్యనారాయణ తిరుపతి బాలయ్య తలారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు... దివంగనేత సోలిపేట రామలింగారెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా చేగుంట గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

## చేగుంట తాసిల్ దార్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా



సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 07 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం లో దతాహా సిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపబడాయి, ఈకార్యక్రమంలో తహసిల్దార్ స్వప్న,ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, సర్వేర్ రవీందర్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనందరం కృషి చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను మననం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయం లో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర మరువలేనిదని చెప్పారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చక్కటి ప్రావీణ్యం ఉందని చెప్పారు. స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారని ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, జిల్లా పరిపాలన అధికారి గన్యా మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

- సోమవారం రాత్రి కేజీబీవీ లో మరో 15 మంది విద్యార్థులకు అస్వస్థత
- ప్రభుత్వ హాస్పిటల్ లో విద్యార్థులను పరామర్శిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు తరుణ్
- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి
- మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలి
- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.తరుణ్



సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్ :పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న (కేజీబీవీ) కస్తూర్బా హాస్టల్ లోని గత నాలుగు రోజుల నుంచి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలిసిందే అయితే సోమవారం రాత్రి మళ్లీ 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైతే వారిని కొల్లాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు విషయం తెలుసుకున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్ మంగళవారం కొల్లాపూర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కేజీబీవీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించడం జరిగింది అనంతరం వారు విద్యార్థులతో మరియు వారి తల్లిదండ్రులతో మాట్లాడి హాస్టల్లో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం అక్కడి నుండి పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ హాస్టల్ కు వెళ్లి హాస్టల్లో కూడా చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యార్థులకు రవాణా ద్వారా సరఫరా అవుతున్న కూరగాయలు సరుకులు వంట సామాగ్రి వంటి వాటిపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని వారు సూచించారు అవన్నీ కూడా నాణ్యమైనవిగా ఉండేలా చూడాలని ఫుడ్ టెండర్ సివిల్ కాంట్రాక్టర్లను కోరారు ఇలాంటి ఘటన మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులతో పడకేస్తున్న పల్లెలు



సికె న్యూస్ వేములపల్లి ఆగస్టు6 : వేములపల్లి మండల పరిధిలోని పల్లెలలో చిన్న పెద్దా అనే తేడా లేకుండా అనేకమంది సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారు ఈ వ్యాధులు ఇంట్లో ఉన్న వ్యక్తులకు ఏ ఒక్కరికి వచ్చినా కానీ ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి వ్యాపిస్తుండడం ఆందోళన కలిగిస్తుంది ఈ వైరల్ ఫీవర్ ముందుగా కాళ్లు, చేతులు మరియు ఒంటినొప్పులతో విపరీతమైన బాధతో జ్వరాలు వస్తున్నాయని ఈ నొప్పులతో నడవడానికి కూడా చాలా ఇబ్బంది అవుతుందని జ్వరనపడిన వ్యక్తులు అంటున్నారు, కొంతమంది జ్వరం నుండి కోలుకున్న వ్యక్తులు మాట్లాడుతూ ఒంట్లో వచ్చే నొప్పులు జ్వరం తగ్గిన కానీ కొన్ని రోజులపాటు నడవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు ఇకనైనా కానీ గ్రామాల పరిధిలో పరిసరాలు మరియు దోమలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వ్యాధుల నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

దీనిపై వేములపల్లి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుచరిత మాట్లాడుతూ

ప్రస్తుతం పడుతున్నటువంటి వర్షాల కారణంగా వాతావరణం లోని మార్పులు మరియు ఇంట్లోని పరిసరాలు గ్రామాలలోని వీధులు చెత్తాచెదారంతో నిలువ ఉన్న నీటిలలో దోమలు సంతతి అభివృద్ధి చెంది విపరీతమైన దోమల బెడద పెరిగి దోమలు కుట్టడం ద్వారా ఈ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజలు కూడా జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని అలా కాకుండా నిర్లక్ష్యం చేస్తే మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ బారిన పడి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అలాగే గ్రామాలలోని ప్రజలు కూడా తన ఇంటి పరిసరాలు వీధిలో పరిసరాలు శుభ్రంగా చేసుకుంటే దోమల వృద్ధి అంతరిస్తుందని దాని ద్వారా వ్యాధులు కూడా తగ్గుతాయని ఆమె అన్నారు

## జెవిఆర్ కళాశాలలో ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. స్థానిక జెవియర్ ప్రభుత్వ కళాశాల, సత్తుపల్లి నందు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డా. వి. రవి శంకర్ ఆధ్వర్యంలో చరిత్ర ఉపన్యాసకురాలు డా. జి. విజయలక్ష్మి అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. డా. రవి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరు పొంది ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని గల్లీ నుంచి ఢిల్లీ దాకా, ఢిల్లీ నుంచి అమెరికా వరకు తెలంగాణ వాదాన్ని వ్యాప్తి చేయడంలో తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటానికి కారణమై ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా మిగిలారన్నారు. ఈ కార్యక్రమంలో డా. పూర్ణచంద్రరావు, మహేష్, డా.బాలకృష్ణ, డా.బాబు, డా. పద్మారాణి, డా.ఎం.మాధవి, రవికుమార్, సుభాషిని, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం.డి.షానూర్ బాబా



సి కే న్యూస్ (సంపత్) అగస్ట్ 06:ఆలేరు పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లా లొ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హాజరై ఈ సందర్బంగా మాట్లాడుతూ.జిల్లా లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ కూడా నివాసయోగ్యకరమైనటువంటి పట్టా స్థలాలు ఇచ్చి,రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జిల్లా లొని వర్కింగ్ జర్నలిస్టులకు ఖచ్చితంగా మొదటి ప్రాధాన్యత కల్పించి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్,ఆలేరు పట్టణ అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి గంగాదారి శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల నియమించినందుకు ధన్యవాదములు: తపస్




సీ కే న్యూస్ చేగుంట 07 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )

మంగళవారం నాడు చేగుంట మండలంలోని రెడ్డిపల్లి,చేగుంట,మక్కరాజ్ పేట్,అనంతసాగర్, రుక్మ పూర్,పులి మామిడి,కిస్టాపూర్, చందాయ్ పేట్, బోనాల్, ఇబ్రహీంపూర్, కరీంనగర్, గొల్ల పల్లి పాఠశాల ల లో తపస్ సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించినందుకు అభినందనలు తెలియజేయడం జరిగింది, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పడం అభినందనీయమని, అలాగే ఉపాధ్యాయుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న డీఎలను వెంటనే ప్రకటించాలని, డీఎస్సీ ఫలితాలను ప్రకటించి, నూతన ఉపాధ్యాయుల నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశపతి కృష్ణమూర్తి, తూప్రాన్ డివిజన్ తపస్ కార్యదర్శి ప్రభాకర్, తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, తిరుపతి,మల్లారెడ్డి,సిద్ధిరాములు,కృష్ణమూర్తి, పరశురాం తదితరులు పాల్గొన్నారు

# మొరిపిరాల లో మహాజన నేత మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ (యం ) మండలం మొరిపిరాల గ్రామంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్, మాదిగ యూత్, ఉపకుల నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని %వీ[ాూ% సీనియర్ నాయకులు ముప్పిడి స్వామి మాదిగ సమన్వయం చేయగా ముఖ్య అతిథు లుగా ఎమ్మార్పీయస్ జిల్లా సమన్వయ కర్త యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేయడం జరిగింది అని యస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనేది మాదిగ మరియు ఉపకులాల ఆకాంక్ష మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాట ఫలితంగా ఆగస్టు 01 న సుప్రీం కోర్టు ద్వారా యస్సీ ల వర్గీకరణ న్యాయ బద్దమైనదని తీర్పునివ్వడం పీడిత వర్గాల జీవితాలకు కొత్త మలుపు అని ఈ వర్గీకరణ ద్వారా యస్సీ లలో ఉండే 59 ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన ప్రకారంగా న్యాయం జరుగుతుందని అన్నారు అంతే కాకుండా సబ్బండ కులాల కొరకై అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టిన ఘనత మంద కృష్ణ మాదిగ కు ఉందని స్పష్టం చేశారు. ఈ 30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో అమరులైన అమరవీరులకు ఇది అంకితమని మాట్లాడారు అంతేగాక ఈ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎమ్మార్పీఎస్ కు



అండ దండలుగా ఉన్న సబ్బండ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.
దండోరా ఉద్యమం లో మొరిపిరాల గ్రామం కీలక భూమిక పోషించిందని అన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో...యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,
ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు ముప్పిడి మహేష్ మాదిగ, ముప్పిడి సాయిలు మాదిగ, ముప్పిడి నర్సయ్య మాదిగ,ఉపకులాల నాయకులు ఇంద్రపల్లి రవి బైండ్ల,ముప్పిడి శివ మాదిగ, ముప్పిడి అఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దశ దిశ కర్మకు ఆర్థిక సాయం .అందించిన కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రగు శ్రీకాంత్



**సికే న్యూస్ చేగుంట ఆగస్టు 07 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండలం బోనాల గ్రామంలో ఇటీవల మరణించిన మురారి ఎల్లం తండ్రి రాజయ్య మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ 50 కేజీల బియ్యమును వారి కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంకన్న సాయి కుమార్ గౌడ్ సీనియర్ నాయకులు పుర్ర ఆగమయ్య చింతాల లింగం మద్దూరి రాజు కర్రె సాయికుమార్ బోనాల గ్రామ అధ్యక్షుడు పూల్లూరు రమేష్ ఉపాధ్యక్షుడు సంతోష్ యువజన నాయకులు సంతోష్ యాదవ్ పోతుల ప్రశాంత్ కిసాన్ అధ్యక్షుడు స్వామి ఇమ్మడి లక్ష్మణ్ అల్లి లచ్చిరెడ్డి అక్బర్ %జూ%. రాజ్యం %ూ% గణేష్ తదితరులు పాల్గొన్నారు

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 06,**
మంగళవారం స్థానిక ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించినారు. సోమవారం జనగాం జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాద సభ్యులు గద్దెల అమృతం వారి సతీమణి గద్దెల కవిత ఓ ప్రైవేట్ కంప్లైంట్ విషయమై స్థానిక జనగాం పోలీస్ స్టేషన్ వెళ్ళినారు. వారిపై అక్కడ విధులు నిర్వహించే ఎస్. హెచ్. ఓ, ఎస్. ఐ. ఏ, ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది న్యాయవాద దంపతులపై దురుసుగా ప్రవర్తించి తీవ్ర పదజాలంతో దూషించి న్యాయవాద దంపతులపై దాడి చేయడం జరిగింది. ఇట్టి విషయమై ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాద దంపతుల పై దాడిని ముక్తకంఠంతో ఖండిస్తూ న్యాయవాదులపై పోలీస్ జూలు%శీ% నశించాలి అని దాడికి కారకులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని. రాష్ట్రబార్ కౌన్సిల్ కు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తీర్మానాన్ని పంపుతూ ముందు ముందు ఇలాంటి దాడులు పాల్పడితే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్ , సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు రావు, మేకల దుర్గయ్య, పి.బాలకృష్ణ, కలువల సుధాకర్, పీవీ. నర్సయ్య జున్ను ఐలయ్య ఎస్. సత్యనారాయణ, వి. వెంకటేశ్వర్లు, పి. జయ ప్రకాష్ ఎం. వీరేందర్, పి.ధనంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం పాఠశాలలో శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ మండల కేంద్రంలో సరస్వతీ విద్యాలయం పాఠశాలలో తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ కొత్తప్పల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తూ పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య మరియు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, సుధాకర్, విష్ణు, యాసిన్, లలిత, సంతోష, మహేశ్వరి,సంధ్య,ఆదర్శ,మాధవి ,



శైలజ,గంగా,మాధవి,కృష్ణవేణి, లక్ష్మి పాల్గొన్నారు..

## ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం.డి.షానూర్ బాబా**



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆలేరు పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ కూడా నివాసయోగ్యకరమైనటువంటి పట్టా స్థలాలు ఇచ్చి,రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఖచ్చితంగా మొదటి ప్రాధాన్యత కల్పించి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్,ఆలేరు పట్టణ అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గంగాదారి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తోట కిషన్ ఎం వి ఐ ...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం యూనిట్ ఆఫీస్ భద్రాచలం లో తెలంగాణా రాష్ట్ర సాధన లో ఒకరైన సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు .. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నాటి ఉద్యమంతో పాటు స్వరాష్ట్ర ప్రగతిలో వారందించిన స్ఫూర్తి, సబ్బండ వర్గాల సమున్నతే లక్ష్యంగా సాగిన పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించడమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు మనం అందించే ఘన నివాళి అని



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజ శేఖర్, భాస్కర్, యాకుబ్ పాషా, రవి, కామేష్ తదితరులు పాల్గొన్నారు

## మక్కా హజ్ యాత్ర నుండి తెచ్చిన చిహ్నాన్ని



### మంత్రి ఉత్తమ్ కు అందజేసిన మత పెద్దలు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 06:** హుజూర్నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హాజీ అబ్దుల్ మజీద్ గత నెలలో ముస్లింల పవిత్ర స్థలం మక్కా హజ్ యాత్రకు పోయి దిగ్విజయంగా 45 రోజులు యాత్ర చేసి రాగ
మక్కా నుండి తెచ్చిన చిహ్నాన్ని హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ముస్లిం సాంప్రదాయ బద్ధంగా సన్మానం చేసి చిహ్నాన్ని బహుకరించడం జరిగింది.
హజ్ యాత్ర చేసి రావడం పట్ల మంత్రి ఉత్తమ్ మజీద్ భాయ్ ని అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకులు కరీమ్,మోయిన్, రషీద్ దితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డి ఎ లు విడుదల చేయాలి.ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్.



**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 07 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**
ఎస్ టి యు టి ఎస్ సభత్వ నమోదులో బాగంగా నార్సింగి మండలం లోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. నార్సింగి ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఎ.లను విడుదల చేయాలన్నారు, అదే విధంగా పి ఆర్ సి నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ప్రాధాన కార్యదర్శి పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా నాయకులు దుర్గరాములు గోపాల్, వెంకటేశం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో వైద్య క్యాంపులు నిర్వహించలి .

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**విస్తృతంగా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులకు తగిన స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలనీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి రాజు ప్రభుత్వానికి కోరారు.
నెల నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు టైఫాయిడ్, డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా, వైరల్ జ్వరాలు విజృంభించాయి. ఈ వ్యాదులు నయం చేసుకోవడం ప్రజలకు భారంగా మారకూడద అన్నారు.ప్రజలు నొప్పులతో తల్లడిల్లి పోతున్నారు.ఇంట్లో ఒకరి తర్వాత ఒకరికి వస్తుంటే ఏం చేయాలో తోచక భీతిల్లి పోతున్నారు. ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసి పోతున్నాయి. సత్తుపల్లి మండలంలోని కాకర్లపల్లి రుద్రాక్ష పల్లి బుగ్గపాడు రేగళ్లపాడు యాతాల కుంట,చెరుకుపల్లి గంగారా, సిద్ధారం గౌరీగూడ సత్తుపల్లి పట్టణంలో విశ్వ జ్వరాలు విజృంభిస్తున్నాయని వీటిని రెడ్డాల్టర్ గా ప్రకటించాలని వారు అన్నారు.
దోమలు, కలుషిత ఆహారం,నీటి కాలుష్యం వల్ల ఇటువంటి ఆరోగ్య సమస్యలు సంక్రమిస్తాయి.ఆగస్టు నెలలో కూడా వర్షాలు పడతాయి.
నివాస పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవలసిన బాధ్యత అందరి మీద ఉంది. ప్రధానంగా ఇండ్ల మధ్యలో ఉండే ఖాళీ స్థలాల్లో నీరు పోయే మార్గం లేక నెలల తరబడి నీరు నిల్వ ఉంటుంది.ఈ నీటి నిల్వలు దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. విపరీతమైన దుర్వాసనను వెదజల్లుతున్నాయి.
గ్రామపంచాయతీ స్థాయిలో సంబంధిత అధికారులు వ్యాధికారకాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. నివారణా చర్యలకు ఉపక్రమించాలి.
హోటళ్లు, చికెన్ దుకాణాలు,హెయిర్ సెలూన్ షాపులు,రోడ్ల వెంట అమ్మే తినుబండారాల పరిశుభ్రతపై పర్యవేక్షణ ఉంచాలి.
ఈ నేపథ్యంలో విజృంభించే వ్యాధులకు సరిపడే స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలి. రోగులకు భరోసా కల్పించాలి వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాళాకారులను కలుద్దాం సమగ్ర సాంస్కృతిక విధానం



**సి.కే న్యూస్ ఆగస్టు 6 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ఆగస్టు 7 హైదరాబాద్ రవీంద్రభారతిలో జరుగు రాష్ట్రస్థాయి ప్రజా కాల పండుగ ధర్మసాగర్ మండలం పెండ్యాల గ్రామంలో కరపత్రం ఆవిష్కరించిన తెలంగాణ ప్రజానాట్యమండలి అనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్టె పాక రవి జయప్రదం చేయండి హనుమకొండ జిల్లా నుండి వందలాది మంది కళాకారులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు శ్రమతో పాటే పాట పుట్టింది అలా మొదలైన పాట యక్షగానమై సింధు బాగోతమై ఉల్లా కథలు గొల్ల సుద్దులు జములిక కథ నాటికలు నాటకాలు శాస్త్రీయ జానపద గిరిజన సాంప్రదాయక ముత్యాలతో భిన్న కళారూపాలతో పరిపూర్ణత చెంది కలగా రూపొదిద్దుకోండి ప్రజల్లో నుండి వచ్చిన కలను ప్రజల కోసమే ప్రజా ప్రయోజనాల కోసమే సందర్శించాలన్న దృఢ సంకల్పంతో కలల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి 1943 మే 25న ముంబై నగరంలో ఆవిర్భవించింది ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ . ఐ పి టి ఏ. యుక్త వ్యవస్థాపకులుగా బాలరాజ్ హనీ అనిల్ డిస్విల్వి కే ఏ అబ్బాస్ పృథ్వీరాజ్ కపూర్ కాఫీ అజ్మీ పండిట్ రవిశంకర్ ఉదయ శంకర్ల తోపాటు ఏకే హాంగల్ సలీం చౌదరి శంభు మిత్ర లాంటి ప్రముఖులు ఇట్టకు సారథ్యం వహించారు ఒకవైపు హిట్లర్ నాజిముకలు ప్రపంచాన్ని యుద్ధ వాతావరణంతో చిన్నచిన్న దేశాలపై దాడులు చేస్తుండగా భారతదేశంలో తెల్లదొరల ఆగడాలు ఆకృత్యాలతో దేశ ప్రజలు అల్లాడుతున్నారు అలాంటి సమయంలో ఇప్టా ఆవిర్భవించింది భారత స్వతంత్ర పోరాటంలో ప్రజలను చైతన్య పరచడంలో అగ్రగామిగా నిలిచింది ఐపిటిఏ కు అనుబంధంగా డాక్టర్ గరికపాటి రాజారావు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి స్థాపించబడి కాల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించడానికి అవిశ్వాసంగా పనిచేసిన సమస్త ప్రజానాట్యమండలి తెలంగాణలో నిజాం కు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను ఒక తాటిమీద నడిపించిది ఈ కార్యక్రమంలో మండల కళాకారులు కోయడ గట్టమ్మ మునగాల సుగుణ పెండ్యాల గట్టయ్య పల్లె రమ కోయడ రజిత గోకుల రాజయ్య భూషణం మండల జిల్లా మండల కళాకారులు పాల్గొన్నారు.

## బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షుడిగా ఆర్ వి బాలాజీ నియామకం



**పలమనేరు, ఆగస్టు 6, సికే న్యూస్ ప్రతినిధి.**

పలమనేరులోని, శ్రీ బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ పర్సన్ ఇన్చార్జిగా, ఆర్ వి బాలాజీ నియామకం జరిగింది. జిల్లా ఇన్స్పెక్టర్ బాబు వద్ద నుండి నియామక పత్రాలు ఆర్ వి బాలాజీ మరియు డైరెక్టర్లు అందుకోవడం జరిగింది.

ఆర్ వి బాలాజీ మాట్లాడుతూ... గత పాలకవర్గం పదవీకాలం ఈనెల నాలుగో తారీఖుతో ముగియడంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా, ఈరోజు బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ ప్రెసిడెంట్గా నన్ను

నియమించడం జరిగిందని, నాతోపాటు, పదిమంది డైరెక్టర్ల నియామకం జరిగిందని, బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ ను, మరింత ఉన్నత స్ధానంలో నిలిపేందుకు మా బోర్డు డైరెక్టర్ల సహకారంతో కృషి చేస్తానని, ఈ సందర్భంగా ఆర్ వి బాలాజీ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.... సూపర్వైజర్ అధ్యక్షుడిగా, ఆర్ వి బాలాజీ అను నేను, వైస్ ప్రెసిడెంట్ గా సుధాకర్ రెడ్డి,

బోర్డు డైరెక్టర్లుగా చంద్రశేఖర్ రెడ్డి, సత్యమూర్తి, జగదీష్, అష్రఫ్ అలీ, రవి, కోటేశ్వర్, శ్రీరాములు, సెల్వరాజ్, శీనప్ప, డైరెక్టర్లుగా నియామకం చేసినట్టు, ఈ సందర్భంగా, ఆర్వి బాలాజీ తెలియజేశారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ వరం..

- కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, పినపాక రైతు వేదికలో మండల పరిధిలోని 33 నీరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు మంజూరైన కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ ఒక వరం లాంటిది అన్నారు.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఇబ్బందులు తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.. అమలు చేసినటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు.. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలోనే బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు, రైతులు, రైతు కూలీలు, యువకులకు, నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు.. భద్రాచలంలో మార్చి 11న ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు చేశామని ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు... రైతుల యొక్క రుణాలు మాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిందని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు... రైతులకు,నిరుపేదలకు అన్ని వర్గాల ప్రజలకు,నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు..అదే విధంగా మండలంలోని పులుసు బొంత ప్రాజెక్టుకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రామకృష్ణ సెక్రటరీ ఉమామహేశ్వర రావు, ప్రభుత్వ డాక్టర్ దుర్గ భవాని, అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకట్రెడ్డి మండల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల పై గుంతలు పూడ్చడానికి కోల్డ్ మిక్స్ ఉపయోగం.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,** మేన్ రోడ్డుపై ఉన్న గుంతలను పుడ్చడానికి ట్రాఫిక్ కు అంతరాయము లేకుండా 10 నిమిషాల్లో గుంతలను పుడ్చే రేడిమెడ్ కోల్డ్ మిక్స్ ను కొత్త గూడెం జిల్లా లో మొదటగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం కొత్తగూడెం ద్వారా తీసుకోని వచ్చి మొదటగా అండర్ బ్రిడ్జి క్రింద వర్షాకాలంలో గుంతలు ఏర్పడి నీరు నిలవడం వల్ల ప్రజలకు రాకపోకలు ఇబ్బందులు పడుతున్న గుంతను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమక్షంలో పుడ్పించనైనది. జిల్లాలోని రహదారుల పై గుంటలు లేకుండా ఏర్పాటు చేసే కార్యక్రమం మొదట కొత్తగూడెం మున్సిపాలిటీ నుండి కలెక్టర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషు మరియు స్థానిక కౌన్సిలర్స్, మున్సిపాలిటీ డి ఈ రవి మరియు సానిటేషన్ ఇన్స్పెక్టర్లుచారీ, చవాన్, జవానులు నవీన్,రవి పారిశుధ్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# హాస్టల్ లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి
- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మాజీ ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న (కేజీబీవీ)కస్తూర్బా హాస్టల్ లోని గత నాలుగు రోజుల నుంచి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలిసిందే విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం కొల్లాపూర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కేజీబీవీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించడం జరిగింది అనంతరం వారు విద్యార్థులతో మరియు వారి తల్లిదండ్రుల తో మాట్లాడి హాస్టల్లో గల సమస్యలను తెలుసుకున్నారు అనంతరం అక్కడినుండి పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ హాస్టల్ కు వెళ్లి హాస్టల్లో కూడా చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు స్టోర్ రూమ్ వంటగది నీ తనిఖీ చేయడం జరిగింది అనంతరం మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హాస్టల్ నీ సందర్శించిన విషయం బాగానే ఉంది కానీ అదే రోజు ఇక్కడే ఉన్న స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు మాత్రం విద్యార్థులను కేజీబీవీ హాస్టల్ ను తనిఖీ చేయకుండా ఉండడం దురదృష్టకరం అంటూ ఆయన స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు ను విమర్శించారు విద్యార్థుల ప్రాణాల కన్నా ఆయనకు ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కువైపోయాయని వారు విమర్శించారు హాస్టల్ విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు అంటూ వారు తెలిపారు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారిక యంత్రాంగం పై చర్యలు తీసుకొని తక్షణమే హాస్టల్ ఎస్ ఓ మరియు సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే విద్యార్థులకు రవాణా ద్వారా సరఫరా అవుతున్న కూరగాయలు సరుకులు వంట సామాగ్రి వంటి వాటిపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని వారు సూచించారు అవన్నీ కూడా నాణ్యమైనవి గా ఉండేలా చూడాలని టెండర్ సివిల్ కాంట్రాక్టర్లను కోరారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ పెంట్లవెల్లి మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం ఐటీడీఏ లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి.

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06:**తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించు కోవచ్చునని, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తి నిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ 90 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన జన్మించారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది,1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ ప్రజలు ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా మరియు హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రం లో ఉద్యోగాలు చేస్తున్నా మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్లు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. పనిచేయాలని తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం చేసిన పని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాను అనే లక్ష్యం పెట్టుకొని, తమ విధులను నిర్వహించాలని పిఓ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ,ఏ సి ఎం ఓ రమణయ్య ఏటీడీవో అశోక్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, కొండ రెడ్ల అధికారి నరేష్,జేడీఎం హరికృష్ణ,వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి

**సిడిపిఓ వెంకటలక్ష్మి**





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి ( రామయ్య)ఆగస్టు 06**

శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలు కృషి చేస్తాయని సిడిపిఓ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని 25 వ వార్డు రెండవ అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులకు శిశువుల బరువు, బరువు పెరుగుట, తక్కువ బరువు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు గృహ సందర్శనలు భాగంగా బరువు తక్కువ ఉన్న శిశువుల ఇండ్లకు వెళ్లి బరువు పెరిగేందుకు తీసుకోవలసిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ సోమమ్మ , అంగన్వాడీ టీచర్స్ ఎండి నసీమా బేగం, సరళ కుమారి, ఎండి షహజిదా బేగం, మాలతి, సావిత్రి, వరలక్ష్మి, పిల్లల తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## గద్దర్ అన్న ఆశయాలను కొనసాగిద్దాం.......





**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 06:** తన జీవితాంతం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు గద్దర్ అన్న ఆశయాలను కొనసాగించాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,పీ సీ సీ డెలిగేట్ తంగెళ్ళపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గద్దర్ అన్న ఉద్యమాలు భువనగిరి ప్రాంతానికి చాలా దగ్గరి సంబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు కొడారి వెంకటేష్, బర్రె సుదర్శన్, గోద వెంకటేశ్వర్లు,ఎండి జలీల్, సలావుద్దీన్, కైరంకొండ వెంకటేష్, భాస్కర్ నాయక్, శివలింగం, తాళ్ళపల్లి చంద్రశేఖర్, కొత్త బాలరాజు, శ్రీనివాస్,పల్లెర్ల వెంకటేష్ ,గుమిడెలల్లి రమేష్ , మహంకాళి సురేష్, కుంచం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పోడు భూమి రైతుల రుణాలు మంజూరు పై సమీక్ష సమావేశం.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,**మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి అటవీ సంబంధిత మరియు పోడు రైతులకు రుణాలు మంజూరు తదితర అంశాల పై జిల్లాలోని అన్ని బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజన రైతులందరికీ వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు అందరు అధికారులను ఆదేశించారు. రైతులందరికీ సురక్ష బీమా, జీవన జ్యోతి బీమా 456 సంవత్సరానికి గాను బీమా చేయించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. బ్యాంక్ అధికారులు రుణాలు మంజూరు పై ఇన్సూరెన్స్ చెయ్యాలి అని రైతులపై ఒత్తిడి చేయరాదని ఆదేశించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు అధికారులకు జూన్ మీటింగ్ నిర్వహించి రుణ మంజూరు పై దిశ నిర్దేశం చేయవలసిందిగా ఐటిడిఏ పిఓ రాహుల్ కు సూచించారు. జిల్లాలో 23 మంది మహిళలు పుట్ట గొడుగుల పెంపకం పై శిక్షణ తీసుకొని వచ్చారు. వారికి సరైన రుణం మంజూరు చేయటం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ భవనాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు మరియు దాతలు ఇచ్చిన అధ్య చెల్లించ%ఎ%నటువంటి భవనాలకు ప్రభుత్వ ఆదేశాల అనుసారం ఉచిత కరెంటు సరఫరా చేయడం జరుగుతుందని ప్రతిపాదనను ఆగస్టు 15 లోపు సమర్పించవల సిందిగా విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు బోర్ వేసుకునేందుకు అటవీ శాఖ నుంచి అనుమతులు త్వరితగతిన మంజూర ఎలా చూడాలని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను కోరారు. వేసిన బోర్లకు ఉచిత విద్యుత్ ను అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15వ తేదీ లోపు జిల్లాలోని ఒక గ్రామంలో పోడు వ్యవసాయం చేసే రైతులు అందరికీ ఉచిత విద్యుత్ అందేలా



ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీఎల్ ఎస్సీ బికం సింగ్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మరియు అన్ని బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఒక వరం

- మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది
- నియోజకవర్గం లో 325 చెక్కుల పంపిణీ చేసిన
- రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 06**పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ గొప్పవరంగా మారిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కులు 24 షాదీ ముబారక్ చెక్కులు 2, మేళ్లచెర్వు మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు 24, షాదీ ముబారక్ చెక్కు లు 9, మట్టంపల్లి మండలంలో 27 కళ్యాణ లక్ష్మి చెక్కులు, హుజూర్నగర్ మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కులు 58, గరిడేపల్లి మండలం లో 72 కళ్యాణలక్ష్మి చెక్కులు 7 షాదీ ముబారక్ చెక్కులు, నేరేడుచర్ల మండలంలో 38 కళ్యాణ లక్ష్మి చెక్కులు 6 షాదీ ముబారక్ చెక్కులు, పాలకీడు మండలం లో 45 కళ్యాణలక్ష్మి చెక్కులు 8 షాదీ ముబారక్ చెక్కులను మొత్తం 325 చెక్కులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు లబ్ధిదారులకి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంక్షేమంకు అధిక ప్రధాన్యతను ఇస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని హుజూర్నగర్ నియోజకవర్గం లో 325 మందికి 3,25,37,700 విలువ గల చెక్కులను లబ్ధిదారులకి ఈ సందర్భంగా అందజేశారు.

ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాస్ , తహసీల్దార్లు అధికారులు, లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం చాతల ప్రభుత్వం

- ఇల్లు లేని నిరుపేదలకి ఇల్లు కట్టించడమే నా ధ్యేయం మంత్రి
- పేదవారి జీవితాలలో వెలుగు నింపటమే నా ఆశయం
- ఐ టి ఐ కాలేజీ అలాగే ఏటీసీ సెంటర్ వర్క్ షాప్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు06**

ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించటమే ప్రజా ప్రభుత్వం ఆశయం అని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం హుజూర్ నగర్ లోని ఆదర్శ కాలనీలో నిర్మించే ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి మంత్రి ఉత్తమ్ పరిశీలించారు.ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని అధికారులకి,కాంట్రాక్టర్ కి మంత్రి ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని హుజూర్ నగర్ టౌన్ లో ఇల్లు లేని వారి అందరికి ఇల్లులు ఇస్తామని మంత్రి తెలిపారు .మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వం అని మంత్రి అన్నారు. రాష్ట్రం లో ని ప్రతి నియోజకవర్గం లో 3500 ఇల్లుల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అలాగే త్వరలోనే ఆదర్శ కాలనీ లోని 2160 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసి నిరు పేదల జీవితాలలో వెలుగు నింపుతానని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

తదుపరి ఐ టి ఐ కళాశాల అలాగే ఎ టీ సి సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉన్న విభాగాలలో వారికి విద్యను బోధించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించటం కోరకు ఐ టి ఐ కళాశాలలో ఎ టి సి సెంటర్లను ఏర్పాటు చేయటం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. క్రిస్టియన్ స్మశాన వాటికను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ శ్రీనివాస్, ఉద్యోగులు ,తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ జాతిపితగా

## ప్రొ"జయశంకర్ సార్ ను ప్రకటించాలి.

- ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు



**సీ కే న్యూస్ :**ఖమ్మం నగరంలో మంగళవారం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ , ప్రజా గాయకుడు గద్దర్ , ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జహీర్ అలీ , తెలంగాణ చిన్నమ్మగా పేరుందిన సుష్మ స్వరాజ్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు . వీరు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లో ఎంతో సహకరించారని వీరి త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడిందని అలాగే వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు . ఇలాంటి మహనీయులను మనం కోల్పోవడం చాలా బాధాకరమని ఒక నిమిషం మౌనం పాటించారు . ఇంకా వారు జీవించి ఉంటే మరెన్నో ఉద్యమాలకు నాంది పలికి మరెన్నో సాధించేవారమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , దోకుపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , కొప్పెర జానకి రాములు , బచ్చల పద్మచారి , అడప ప్రవీణ్ కుమార్ , గజ్జి సుధాకర్ , లింగన బోయిన సతీష్ , బత్తిని మధు గౌడ్ , పమ్మి రవి , చెరుకుపల్లి నాగేశ్వరావు , పెల్లూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు , బెల్లంకొండ నాగేశ్వరావు , దరిపల్లి వీరబాబు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , తీగల రాము , రెడ్డి బోయిన వరలక్ష్మి , రచ్చ రామారావు , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , కృష్ణవేణి , పద్మ , జయమ్మ తదితరులు పాల్గొన్నారు .

# గంజాయి కేసులో ఇద్దరికీ కఠిన కారగారి శిక్ష.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06,** గంజాయి కేసులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ( ఎఫ్ఎసి - మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎన్ డి పి ఎస్ స్పెషల్ జడ్జ్ ) పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా...అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీకాంత్ తన డ్యూటీలో భాగంగా కూనవరం రోడ్డు సిఆర్పి క్యాంపు భద్రాచలం టౌన్ లో 29 మే 2003న ఉదయం ఏడు గంటలకు వాహన తనిఖీ చేస్తుండగా ఓ డి -30- ఈ -6570 ట్రాక్టర్ పై ఒరిస్సా కు చెందిన మల్కనగిరి జిల్లా చిత్రకొండ పి. ఎస్. ట్రాక్టర్ డ్రైవర్ రఘునాథ్ ధనంజయత్ మరియు రబీ%శీ%ద్ర కార ట్రాక్టర్లో 485 కేజీల గంజాయి ప్యాకెట్స్ తో,కారు నెంబర్ ఓ డీ -30- ఈ -4097 కారులో పైలెట్గా కౌసల్య అర్జున్ సింగ్, కౌశల్య నందిని వస్తున్నారు. వారిని ఆపి పరిశీలించగా 485 కేజీలు గల 97 ప్యాకెట్స్ గంజాయి ట్రాక్టర్ లో పట్టుబడినది. వెంటనే పంచనామా చేసి పిఎస్ లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసుకున్నారు. పైలెట్ కారులో వచ్చిన ఇద్దరూ పారిపోయారు . దర్యాప్తులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు దర్యాప్తు అనంతరం కోర్టులో రఘునాథ్ ధన్యాయత్ రబీ%శీ%ద్ర కారా లపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మిగతా ఇద్దరు దొరకగానే సప్లమెంటరీ ఛార్జీట్ ద్వారా వారిని కోర్టులో ప్రవేశపెడతామని తెలిపారు. కోర్టులో ముగ్గురి సాక్షులను విచారించిన అనంతరము కేసు పూర్వాపరాలు పరిశీలించి ఇద్దరి పై నేరం ఋజువు కాగా ఇద్దరికీ 10 సంవత్సరాల కఠినకారగార శిక్ష మరియు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు.( కోర్టు డ్యూటీ ఆఫీసర్ భద్రాచలం టౌన్ నుండి కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి. సి.సుధీర్ , కోర్టులైజాన్ ఆఫీసర్ ఎస్. కే.ఏ.ఘని లు సహకరించారు.

# గడువులోగా జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలి.

**ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,**వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాల మంజూరు మరియు ప్రగతి పై సమీక్షించారు. హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఖమ్మం నుండి సూర్యాపేట ఎంట్రీ వద్ద ఫై ఓవర్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంబించాలని, ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల ప్రగతి, ఖమ్మం - దేవరపల్లి ధమ్సలాపూరం వద్ద ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ల కోసం అయ్యే భూసేకరణ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని దానికి అనుగుణంగా ఎన్ హెచ్ ఏ ఐ కి లేఖ రాయాలని, తదనుగుణంగా వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ధమ్సలాపూరం ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ ల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే వెంబడి నూతన కలెక్టరేట్ వరకు సర్వీస్ రోడ్డులను కూడా పూర్తి చేసినట్లయితే ఖమ్మం లో ట్రాఫిక్ నియంత్రణకు మరింత సహకరిస్తుందని తెలిపారు, కావున సర్వీస్ రోడ్డులను సత్వరమే మంజూరు చేయాలని కోరారు అదే విధంగా ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఖమ్మం - కురవి రోడ్డు, ఖమ్మం - కోదాడ రోడ్డు పురోగతి పై సమీక్ష చేసారు. నెహ్రూ నగర్ - కొత్తగూడం జాతీయ రహదారి, టెండర్ల దశలో ఉందని, టెండర్ పూర్తికాగానే వాటి నిర్మాణ పనులు మొదలు పెడ్తామని దాసరి హరి చందన తెలియజేశారు. చిల్లకల్లు (హైద్రాబాద్- విజయవాడ జాతీయ రహదారి) క్రాస్ రోడ్డు నుండి బోనకల్లు, వైరా, తల్లాడ నుండి కొత్తగూడం వరకు జాతీయ రహదారి మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని త్వరలోనే మంజూరు అవుతుందని మంత్రి తుమ్మల తెలియజేశారు.

# న్యాయవాద దంపతుల పై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 06:**జనగామ జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ కు ఒక కేసు విషయంలో వెళ్లిన న్యాయవాద దంపతులైన అమృతారావు కవితలపై అక్కడ సీఐ తన సిబ్బందితో కలిసి దురుసుగా ప్రవర్తించి వారిపై చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూమని మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి న్యాయస్థానం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులు పెరిగిపోయాయని ఒక ప్రక్క పోలీసులు మరొకపక్క కేసులను వాదిస్తున్న వారి ప్రత్యర్థి వర్గం వారు న్యాయవాదులపై కక్షగట్టి మానసిక శారీరక హింసలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బాధ్యత కలిగిన పోలీసు అధికారిగా న్యాయవాద దంపతులకు తగిన సమాచారాన్ని ఇచ్చి వారిపట్ల చట్టపరంగా మర్యాదగా ప్రవర్తించవలసిన పోలీసులు మహిళా న్యాయవాది అని కూడా చూడకుండా ఆమెపై కూడా దాడికి పాల్పడడం అత్యంత దారుణం అన్నారు. ఆ ఘటనలో పాల్గొన్న పోలీస్ అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటుగా వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుని వారిని విధుల నుండి సస్పెండ్ చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాద రక్షణ చట్టాన్ని తక్షణమే రూపొందించి అమలు చేయాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. లేనట్లయితే దేశవ్యాప్తంగా తమ హక్కుల సాధన కొరకు న్యాయవాదులు ఉద్యమించడం ఖాయమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, కుక్కడపు బాలకృష్ణ, ఒట్టికూటి అంజయ్య, ధూళిపాల శ్రీనివాసరావు, మద్దుల నాగేశ్వరరావు, వెంకటేష్ నాయక్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, రమణారెడ్డి, చిత్రం విశ్వనాథం, సైదా హుస్సేన్, మహేష్ నాయక్, చనగాని మహేష్, పెండెం సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువ లేం.

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,**ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని.. అలాగే ఆయన చూపిన మార్గంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి అందరం సమష్టిగా కృషి చేయాలని సింగరేణి సీ ఎం డీ ఎన్.బలరామ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. తొలి దశ ఉద్యమం నుంచి మలి దశ పోరాటం వరకు ఆయన చేసిన భావజాల వ్యాప్తి, చూపించిన స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజర్ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్, డైరెక్టర్(పి అండ్ పి) జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం(పి అండ్ పి) సాయిబాబు, జీఎం ఎన్.వి. రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు విద్య, వైద్యం అందించాలి

- కార్పొరేట్ హాస్పిటల్స్ కి మించి విఐపి స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 06:**హుజూర్నగర్ లోని 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందించి నిరుపేదల మనుసులు గెలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు అన్నారు. మంగళవారం హుజూర్నగర్ లోని 100 పడకల హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి సూపరిటీడెంట్, డాక్టర్లు , స్టాఫ్ నర్సు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అన్ని విభాగాల సిబ్బంది వివరాలు అలాగే ఓ పి, ఐ పి సేవలు, మెడికల్ స్టోర్ వివరాలు, ఆహారం,శానిటేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

హాస్పిటల్ లో అందిస్తున్న ఆహారం,శానిటేషన్ సేవలు పై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.నిరంతరం సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, హాస్పిటల్ కి వచ్చే వారికి కార్పొరేట్ స్థాయికి మించి మెరుగైన వైద్య సేవలు అందించాలని నాణ్యమైన మెడిసిన్స్ ఇవాలని మంత్రి సిబ్బందికి సూచించారు.తదుపరి ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని ఈ సందర్భంగా మంత్రి సిబ్బంది కి సూచించారు. నిరుపేదలకు విద్య, వైద్యం అందించటం కోసం గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తున్నా అని,హాస్పిటల్ లో పేదల వైద్య సేవల విషయం లో ఏమైనా నిర్లక్ష్యం జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి అధికారులకు సూచించారు.

తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందించటంలో గాని, నాణ్యమైన మెడిసిన్స్, ఆహారం, శానిటేషన్ సేవల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో సూపర్ టిడెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్,డి సి హెచ్ వెంకటేశ్వర్లు,స్టాఫ్ నర్సులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలమనేర్ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఉపసంచాలకులు



**పలమనేరు నియోజకవర్గం ఆగస్టు 6 సి కె న్యూస్:** ఈరోజు పలమనేర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, ఉపసంచాలకులు శ్రీనివాసరావు, రొటీన్ చెక్ అప్ లో భాగంగా... పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తనిఖీ నిమిత్తం వచ్చారు.

వర్క్ పర్ఫామెన్స్ బాగుంటేనే, హాస్పిటల్కు బడ్జెట్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, బర్త్ సర్టిఫికెట్ విషయంలో నమోదులు ఎలా చేస్తున్నారు అనే విషయం గురించి ఆరా తీశామని, పలమనేరు హాస్పిటల్ చక్కగా నిర్వహిస్తున్నారు అని, ఎంట్రీలలో చిన్న మిస్టేక్స్ సరిదిద్దమని సలహా ఇచ్చామని, ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఉపసంచాలకులు తెలియజేశారు. బర్త్ సర్టిఫికెట్ ప్రాధాన్యత అందరూ తెలుసుకోవాలని, 12 రకాల ప్రభుత్వ పత్రాలకు బర్త్ సర్టిఫికెట్ ఆధారమని, డ్రైవింగ్ లైసెన్స్ బర్త్ సర్టిఫికెట్ కరెక్ట్ గా ఉంటే, దాన్ని, ఆధారిత సర్టిఫికెట్ గా పరిగణించవచ్చని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు తెలియజేస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. బర్త్ సర్టిఫికెట్ తోనే ఆధార్ ఇవ్వడం జరుగుతుందని స్పెల్లింగ్ మిస్టేక్స్ లేకుండా బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను కొన సాగిస్తాం



**సీ కే న్యూస్ ఖమ్మం :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తామని వక్తలు ప్రతిజ్ఞా చేశారు . వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా కార్యదర్శి స్పందన అధ్యక్షతన నిర్వహించిన గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూఖ్య ఉపేంద్ర బాయి మాట్లాడారు . తన ఆటపాటలతో తాడిత పీడిత , బహుజన ప్రజల తరపున గద్దర్ ప్రజా యుద్ధ నౌక గా మారి మరో ప్రపంచం కోసం తుపాకీ గుండు ను జీవితాంతం భరించా రని , తన సైద్ధాంతిక నిబద్ధతను కోల్పో లేదని కొనియాడారు . గద్దర్ ఏ ఆశయ సాధనకు తన జీవితాన్ని అంకితం చేశారో ఆ ఆశయ సాధనకు తాము కృషి చేస్తామని పేర్కొన్నారు . సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ విప్లవ పదానికి గద్దర్ పర్యాయ పదం గా ప్రజల హృదయాలలో చిరస్థాయి స్థానం సంపాదించు కున్నారని కొనియాడారు . ఆయన ఆశయాలను తాము సాధిస్తామని తెలిపారు . వీర నారి మణుల ఆశయ సాధన సమితి సలహాదారులు పుల్లూరి నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు గద్దర్ తన విరచిత గేయాలు , గళం ద్వారా మలిదశ ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని , తెలంగాణ ప్రజలకు గద్దర్ నిత్య స్మరణ కరత నిలిచి పోయారని కొని యాడుతూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రకటించారు . తొలుత గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వక్తలు ఆహుతులు అందరూ గద్దర్ ఆశయాలు సాగిస్తామని ప్రతిజ్ఞ నిర్వతించారు . ఈ సందర్భంగా నే జయ శంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి , నివాళులర్పించారు . నివాళులర్పించారు . తొలి, మలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ , కొత్తపల్లి జయశంకర్ సార్ అలుపు ఎరుగని పోరాటం చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ అస్తిత్వానికి సార్ ప్రతీక లాంటి వారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , నాయకులు కల్పన, జ్యోతి , చందు , త్రివేణి , భవాని , నాగమణి , జాన్ బి పార్వతి , లలిత , లక్ష్మీకాంత , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బాణోత్ బద్రు , సురభి , రవీందర్ నాయక్, నాగేశ్వరావు, కృష్ణ కార్తీక్ , ప్రకాష్ , వెంకటనారాయణ , అశోక్ ,మురళి ,జగదీష్ ,శ్రీనివాస్, సురేష్ లు పాల్గొనగా వీర నారి మణుల ఆశయ సాధన సమితి సాంస్కృతిక విభాగం గాయకులు ఫక్రుద్దీన్ , నారాయణ , కొమ్ము రమా , పెద్ద పాక విజయ లు గద్దర్ , జయ శంకర్ సార్ లను స్మరిస్తూ పాటలు పాడారు.

## సిఐటియు లో చేరిన ఆశ కార్యకర్తలు




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 06**
గ్రామాలలో ప్రతి 1000 మంది జనాభాలో ఒకరుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు వారి ఆరోగ్య క్షేమాలను చూస్తూ గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ టీవీ బీపీ షుగర్ పేషెంట్లకు మెడిసిన్ ఇప్పిస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక అనారోగ్య కారణాలు గ్రామాలలో పరిశీలించి ఎవరికి ఏ జబ్బు వచ్చినా ఆస్పత్రులకు తీసుకువెళ్లి వారి ఆరోగ్యాలను కాపాడే అటువంటి ఆశా వర్కర్లను వారి సమస్యలు పట్టించుకోవడం లేదు పిఏపీఎస్సీ సౌకర్యం లేదు ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డు లేదు ఆ మూడు సంవత్సరాల నుంచి వాళ్లకు యూనిఫారాలు ఇవ్వడం లేదు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆశ వర్కర్లకు పరీక్షలు పెట్టాలని నిర్ణయించడం సరైనది కాదు అని గత కొన్ని ఏళ్లుగా ఆశా వర్కర్లుగా నిర్ణయించినటువంటి వారిపై ఈ ఎగ్జామ్స్ పేరుతో తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారికి మట్టి ఖర్చులకు 50,000 ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఆశా వర్కర్ చనిపోయిన ఒక రూపాయి కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ఉన్నది వారికి ఆరోగ్య భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని వారికి పెన్షన్ సౌకర్యం ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని పై అధికారుల ఒత్తిడీలు తగ్గించాలని పని భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్లు మండల అధ్యక్ష కార్యదర్శులు కే వినోద ఎం భవాని ఉపాధ్యక్షురాలు బి ఝాన్సీ సహాయ కార్యదర్శి బి రంగమ్మ కోశాధికారి పి ఉమా సలహాదారులు ఫాతిమా కమిటీ సభ్యులు ఎం రత్నకుమారి అరుణ జి లక్ష్మి జి స్వరాజ్యం బి సునీత 11 మ%శీ% దితో నీతో కమిటీ వేయడం జరిగింది సిఐటియులో40 మంది చేరటం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్. రన్ మియా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కాలానుగుణంగా సంక్రమించు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.

● డాక్టర్ స్వర్ణకుమారి పిహెచ్సి వలిగొండ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పిహెచ్సి కేంద్రంలో ఈరోజు పిహెచ్సి డాక్టర్ స్వర్ణకుమారి సమక్షంలో జిల్లా డాక్టర్ డిఎంహెచ్వో ఆదేశానుసారం జిల్లా డాక్టర్లు పాల్గొని కాలానుగుణంగా వచ్చే వ్యాధులు పట్ల పూర్తి గా అప్రమత్తం ఉండాలని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నూటికి నూరుపాలు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పూర్తి గా సక్సెస్ చేసినారని వారికి మీ అభినందిస్తూ అలా అనుగుణంగా వచ్చే వ్యాధులు పట్ల ప్రజలకు ఆహ్వాన అవగాహన కల్పిస్తూ వారిని అప్రమత్తంగా ఉండేటట్లు చూడాలని పచ్చదనం పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలను ఐక్యం చేయాలని ఈ సమావేశనీ ఉద్దేశిస్తూ జిల్లా డాక్టర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వలిగొండ పిహెచ్సి డాక్టర్ స్వర్ణలత మరియు డాక్టరు వెంకటేశ్వర్లు భాగ్యమ్మ హెచ్ ఎస్ ఎఫ్ గారు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా చేపడుతున్న జలశక్తి అభియాన్ కార్యక్రమం.







- క్యాచ్ ద రైన్ వేర్ ఇట్ ఫాల్స్ వెన్ ఇట్ ఫాల్స్ పకడ్బందీగా నిర్వహించాలి.
- జల శక్తి అభియాన్, జల జీవన మిషన్ కేంద్ర నోడల్ అధికారి ఆసిఫ్ ఇస్మాయిల్ ఖాన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,** మంగళవారం ఐడిఓసి సమావేశం మందిరంలో జలశక్తి అభియాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , డాక్టర్ శ్రీనివాస్ విట్టల్ టెక్నికల్ ఆఫీసర్ రాష్ట్ర జల శక్తి అభియాన్ , జిల్లా అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముందుగా జిల్లా కలెక్టర్ జలశక్తి అభియాన్ కార్యక్రమం లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు తీసుకుంటున్న చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటెషెన్ ద్వారా వ్యసాయ, ఉద్యనవన, ఇరిగేషన్, గ్రామీణభివృద్ధి, తాగునిరు, భూగర్భజలాలు, మహిళసంఘాలు తదితర అంశాల పై కేంద్ర సభ్యులకు వివరించారు. అనంతరం కేంద్ర సభ్యులు మాట్లాడుతూ క్యాచ్ థ రైన్ వెన్ ఇట్ ఫాల్స్ అంశం పై కేంద్రం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు . జిల్లాలో ఉన్న నీటి వనరుల ట్యాంకుల సరిహద్దులో ఎలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల లో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మాణం, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, అటవీ పునరుద్ధరణ వంటివి చేపట్టాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి జలశక్తి అభియాన్ క్యాచ్ థ రైన్ క్యాంపెయిన్ చేపట్టామని అన్నారు. గత 6 సంవత్సరాల కాలంలో జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతుందని, జిల్లాలో కురుస్తున్న వర్షపు నీరు వృధా కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షపు నీరు వృధా కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన పెంచుతున్నామని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విక్రమాల అమలు చేస్తున్నామని తెలిపారు. వీటిలో భాగంగా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలు, వాటర్ షెడ్ల అభివృద్ధి, అడవుల పెంపకం, నీటి మేనేజ్మెంట్ చర్యలు విస్తృతంగా చేపట్టామని అన్నారు. మహిళా సంఘాలు, , గ్రామసభల ద్వారా గ్రామాలలో నీటి సంరక్షణ పనులను గుర్తించామని పేర్కొన్నారు.

అనంతరం గ్రామీణ భవృధి సంస్థ అద్వర్యం లో ఏర్పాటు చేసిన జలశక్తి అభియాన్ కేంద్రానికి కేంద్ర సభ్యులు పరిశీలించారు. కేంద్రం లో వున్నా రిజిస్టర్లు తనిఖీ చేసారు. జిల్లా లో వున్న నీటివనరులు, నీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కిన్నరసాని ప్రాజెక్ట్ ను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన పాజెక్ట్ విస్తీర్ణం, నీటి నిల్వ, పాజెక్ట్ ద్వారా నీటి సరఫరా ఏ ప్రాంతాలకు జరుగుతుంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ మోటర్ హౌస్ ని పరిశీలించారు.

అనంతరం ములకలపల్లి మండలం లోని అంకిత మండల మహిళా సమాఖ్య కార్యాలయము లో ఏర్పాటు చేసిన మహిళా స్వయం సహాయక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సభ్యులు స్వయం సహాయక మహిళా సంఘాలు తయారు చేసిన ఆహార పదార్ధాలు మరియు వస్తువులను పరిశీలించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముందుగా మహిళా సంఘ సభ్యులతో ఈ సందర్భంగా కేంద్ర సభ్యులు మాట్లాడుతూ నీటి పొదుపు అనేది మహిళల ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. నీటి పొదుపు చెయ్యడనికి ఎం జాగర్తలు మరియు చర్యలు తీసుకుంటారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలో వర్షపు నీటికి ఇంకుడుగుంతలు ఏర్పాటు చెయ్యాలి. ఇంత మంది మీహిళలతో సమావేశం లో పాల్గొనటం నా కుటుంబ సభ్యయులతో మాట్లాడుతున్నట్టు వున్నది అని తెలిపారు. అనంతరం కార్యాలయం లో మొక్కలు నాటారు. మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సురనారాయణ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అర్జున్ రావు, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీకి కోటి రూపాయలతో మౌలిక వసతులు కల్పన





### ప్రధమ ర్యాంక్ సాధించిన వారికి గోల్డ్ మెడల్ బహుకరిస్తాను.

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య )ఆగస్టు 06:** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం కోసం అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి హుజూర్నగర్ లోని డిగ్రీ,ఇంటర్ కాలేజీలను సందర్శించారు. ముందుగా డిగ్రీ కాలేజీ కి వెళ్ళి అధ్యాపకులతో, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేను గతంలో మంత్రిగా ఉన్నపుడే హుజూర్నగర్ కి డిగ్రీ కాలేజీ మంజూరు చేపించినని అప్పుడు 48 మంది విద్యార్థులతో మొదలై నేడు 450 మంది చదువుకుంటున్నారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గత 10 సంవంత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, మీరు ఆహ్వానించక పోయిన నేనే కాలేజీకి వచ్చానని వారం రోజులలో కాలేజీకి ఐదు లక్షల రూపాయలతో కంప్యూటర్లు మంజూరు చేస్తానని తెలిపారు. తదుపరి అధ్యాపకులు, విద్యార్థులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొని రాగానే వెంటనే విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో మాట్లాడారు. అలాగే డిగ్రీ కాలేజీకి కోటి రూపాయలు మంజూరు చేపిస్తానని వాటితో మౌళిక వసతులు ఏర్పాటు, ల్యాబ్ లు, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకోవచ్చు అని అలాగే ప్రతి సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదివే ఆయా కోర్స్ లలో ప్రధమ ర్యాంక్ సాధించిన వారికి గోల్డ్ మెడల్ అందజేస్తానని మంత్రి తెలిపారు.

తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలని చదువు తోనే మనకు సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి విజ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వంలో మెరుగుపర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువత కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదని కలెక్టర్ తెలిపారు..

అనంతరం మంత్రి, కలెక్టర్ తో కలిసి ఇంటర్ కాలేజీ తరగతి గదులను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతు కోటి రూపాయలతో ఇంటర్ కాలేజీలో తరగతి గదులు, ల్యాబ్స్, కంప్యూటర్లు ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అలాగే ఇంటర్ లో ప్రధమ ర్యాంక్ సాధించిన వారికి గోల్డ్ మెడలు బహుకరిస్త అని మంత్రి తెలిపారు.

అంతకుముందు 70 లక్షలతో టౌన్ హాల్ లో చేపట్టే మౌళిక వసతుల పనులను పరిశీలించి హాల్ లో ప్రతిధ్వని రాకుండా నాణ్యత తో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే మిని స్టేడియం కోసం ఎన్ఎస్పి క్యాంప్ నందు ఉన్న స్థలాన్ని మంత్రి పరిశీలించారు.

అనంతరం హుజూర్నగర్ మున్సిపాల్టిలోని 3 వ వార్డ్ లో 3 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమం లో డిగ్రీ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రియాంక, జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఆర్ అండ్ బి ఇంచార్జి ఈ ఈ కాజన్ గౌడ్ ,ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి వేడకను నిర్వహించిన కొత్తగూడెం ఏరియా సింగరేణి యామాన్యం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు స్వర్గీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడకను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా తొలిదశ ఉద్యమ జ్యోతిగా పేరు పొందారు. వీరూ ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా జయశంకర్ నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కొరకు వారు అహర్నిశలు కృషి చేశారని అలాగే రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష యందు అలాగే రాష్ట్ర ఏర్పాటు కొరకు నిర్వహించిన అనేక సమ్మెలలో కూడా పాల్గొన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కొత్తగూడెం ఏరియా, జె.గట్టయ్య, ఐఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి. రజాక్, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) కే హనా సుమలత, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎన్విరాన్మెంట్ ఎస్.ఓ.ఎం టి.సత్యనారాయణ, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి బి మాధవ్, డివై. పిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం. మురళి, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్ మరియు జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# జీవనాధారం కోల్పోయిన ఆటో డ్రైవర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,** గంజాయి తాగిన యువకులు ఈ నెల 4 న రాత్రి ఆటో డ్రైవర్ పై దాడి చేయడంతో ఆ కుటుంబ జీవనాధారం అయోమయంలో పడింది. ఆటో డ్రైవర్ గొల్ల గణేష్ ప్రతిరోజు ఆటో నడిపి తన తల్లిదండ్రులను భార్యను పోషిస్తున్నాడు. పేదరికంలోనే కుటుంబాన్ని నడుపుకుంటూ వస్తున్నాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఆరు ,ఏడు మంది మంది గంజాయి మూక భారీగా దాడి చేసినట్లు తెలిసింది. గంజాయి మూక దాడి చేయడంతో ప్రస్తుతం గణేష్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి దవడ ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రిలో చేపించడాని కి సుమారు 60 వేల పైగా అవుతుందని తెలపడంతో వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల నగదు పెట్టే స్తోమత లేక కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నాడు. ఇలాంటి గంజాయి మూకలు గంజాయి తాగి సామాన్యుల పై దాడులు చేయడం వల్ల సామాన్య కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. కొందరి జీవితాలు వీరి వల్ల నాశనం అవుతున్నాయి. భద్రాచలం పోలీస్ స్టేషన్లో దాడి చేసిన మూక పై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినది.

దాడి చేసిన వారందరినీ తక్షణమే పట్టుకొని అరెస్టు చేసి జైలుకు పంపాలని గణేష్ కుటుంబ సభ్యులు పోలీసులను వేడుకుంటున్నారు. వారి కుటుంబానికి జీవనాధారమైన వ్యక్తి మంగళవారం కోలుకునే పరిస్థితిలో లేడు. వారి కుటుంబానికి ఎలాంటి న్యాయం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉంది. గంజాయి తాగి ఇతరులపై దాడులు చేసే మూకలను పూర్తిగా అరికట్టడానికి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..

## రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో సీలింగ్ ఫాన్స్ పంపిణీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,** స్థానిక ప్రభుత్వ హై స్కూల్ నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో దార బాలాజీ రావు అధ్యక్షతన సీలింగ్ ఫ్యాన్స్ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఎప్పుడు సామాజిక కార్యక్రమాలలో ముందు వుంటుంది అని పిల్లలు మీరు మంచిగా చదివి వృద్ధిలోకి రావాలని ప్రెసిడెంట్ బాలాజీ చెప్పటం జరిగింది. ఈ కార్ర్యమం లో లో ప్రోగ్రాం చైర్మన్ వరలక్ష్మి సెక్రటరీ విద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్, ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ పి.శ్రీ మహాలక్ష్మీ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, పాస్ట్ ప్రెసిడెంట్స్ రఫీ, సభ్యులు చలపతి, పాషా,శేషుకుమార్, రామకృష్ణ,బాలు మహేంద్ర, పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మజ, ఉపాద్యాయని ఉపాద్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ఘనంగా దిరిశాల శ్రీకాంత్ 30వ వర్ధంతి వేడుకలు..

**తల్లాడ ఆగష్టు 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ దివంగత నేత దిరిశాల శ్రీకాంత్ 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ స్తూపానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం శ్రీకాంత్ తో పాటు తన తండ్రి దిరిశాల భద్రయ్య అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. శ్రీకాంత్ మరణించి 30 ఏళ్లు గడిచినప్పటికీ ఆయన వర్ధంతి వేడుకలను గ్రామస్తులు మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు నరసింహారావు పూనాటి సత్యమయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు గోగుల రాఘవ,



కోసూరు వెంకటేశ్వర్లు లోకల్ కేవీ, రెంటపల్లి మరియన్న, షేక్ నాగుల మీరా, పిన్ని హరీష్, రాగం తంబి, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆవాజ్, ప్రజా సంఘాల ఐక్య సమావేశం



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 06:**మంగళవారం రోజున ఈ నెల 10, 11న భువనగిరి పట్టణం శ్రీ శ్రీనివాస ఫంక్షన్ (దివ్య) హాల్ లో జరిగే ఆవాదు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆవాజ్ ప్రజా సంఘాల జిల్లా కమిటీల సంయుక్త సమావేశం దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో జరిగింది ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షులుషేక్ మీరా చౌదరి గారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజాతంత్ర లౌకికవాదులు ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లాలో జరుగుతున్నటువంటి ఈ శిక్షణా తరగతులకు హాజరై జయప్రదం చేయాలని అన్నారు.ఈ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులకు ఎలాంటి రాజకీయ ప్రోద్బలం లేదని కేవలం రాజ్యాంగ హక్కులపై ప్రజలను చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో ఆవాజ్ ఎంఏ ఇక్బాల్ ప్రధాన కార్యదర్శి మీర్ ఖాజా అలీ షేక్ హమీద్ పాషా తురక కాశీల రాష్ట్ర కార్యదర్శి ఇమామ్ పాషా షేక్ లతీఫ్ సీనియర్ జర్నలిస్టు వివేకానంద డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఎండి సలీం మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు వనం రాజు ఎండి నేహాల్ సాజిద్ఎండి రియాజ్ ఆవాజ్ నాయకులు ముక్తార్ హుస్సేన్ ఎండి జహీర్ అబ్దుల్ రెహమాన్ ఎండి మక్బూల్ ఎండి రషీద్ ఎండి షాబుద్దీన్ ఎండి అఫ్జల్ ఎండి బుర్హాన్ తదితరులు పాల్గొన్నారు..

# మాదాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న






**సి కే న్యూస్ (సంపత్)ఆగస్ట్ 06:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించారు.మాదాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛధనం పచ్చధనంలో భాగంగా మొక్కలు నాటారు.ఆ తర్వాత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కారం అన్నం పెడుతున్నారని హరీష్ రావు మాట్లాడిన మాటలపై సీరియస్ అయ్యారు.మాదాపూర్ గ్రామంలోని ఈ ప్రభుత్వ పాఠశాలలో మంచి ఆహారం విద్యార్థులకు అందిస్తున్నారని కోడిగుడ్డు పప్పుచారుతో భోజనం పెడుతుంటే కారం అన్నం పెడుతున్నారని హరీష్ రావు అనడంతో తీవ్రంగా మండిపడ్డారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులతో స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా సమావేశం నిర్వహించారు.రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రైతులు బీర్ల ఐలయ్య గారిని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని సన్మానించారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని కోరారు గ్రామంలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని బీర్ల ఐలయ్య అన్నారు.



# ప్రధాని మోడీ మహిళలకు పెద్దపీట వేస్తున్నారు అనేక అవకాశాలు కల్పిస్తున్నారు.





**విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.**

**రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ బానోతు విజయలక్ష్మి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 06,**కొత్తగూడెం లో బిజెపి జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ , ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ బానోతు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల కు పెద్దపీట వేస్తున్నారని వారికి అనేక రంగాల్లో అన్ని వర్గాల వారికి వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు అనేక అవకాశాలు కల్పించి సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని వీటన్నిటిని మనం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆమె తెలిపారు.

# బస్సు సౌకర్యం 3 నెలల ముచ్చటెన....?

- రఘునాధపాలెం గుండ్లపల్లి మహిళలకు అందని ఫ్రీ బస్సు సౌకర్యం
- స్థానిక ఎన్నికల్లో ఓట్లను బహిష్కరిస్తామంటున్న మహిళలు
- ప్రైవేటు ఆటోల్లో వెళ్తున్న ప్రయాణికులు
- అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలంటూన్న గ్రామల ప్రజలు






**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 06:**మఠంపల్లి మండలం రఘునాధపాలెం గుండ్లపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు రాక మూడు నెలలు అవుతుందని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు కోదాడ డిపో నుండి హుజూర్నగర్ మఠంపల్లి రఘునాధపాలెం గుండ్లపల్లి గ్రామానికి బస్సు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం మూడు పూటలా నడిచేదని ఏమైందో ఏమో తెలియదు కానీ గత కొన్ని నెలల నుండి గ్రామాలకు బసౌర్యం బస్సు సౌకర్యం లేకుండా పోయిందని రఘునాధపాలెం గుండ్లపల్లి మహిళలకు ఫ్రీ బస్సు అందని ద్రాక్షాల మిగిలిందని విద్యార్థులు ఆ గ్రామాల నుండి హుజూర్నగర్ కోదాడ వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని సుదూర ప్రాంతాల నుండి తమ గ్రామాలకు చేరుకోవాలంటే మఠంపల్లి మండల కేంద్రంలో ఆటో వారు ప్యాసింజర్ తో ఆటో ఫుల్ గా నిండితేనే ఆటో కదులుతుందని అనడం వల్ల గంటల తరబడి నిలుచువాల్సి వస్తుందని ఏదైనా అర్జెంటు పని ఉంటే ఇక అంతే సంగతులని రానున్న స్థానిక ఎన్నికల్లో ఓట్లను బహిష్కరిస్తామని ఇప్పటినుండి బస్సు సౌకర్యం కల్పిస్తేనే ఓట్లు వేయటానికి అంగీకరిస్తామని నాయకులు కూడా చొరవ తీసుకోవాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ మహిళలు నాయకులు విద్యార్థులు కోరుతున్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

- మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**అనకాపల్లి సికె న్యూస్:**ఎస్సీ లో ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో సుప్రీంకోర్టు తీర్పుపై. అనకాపల్లి జిల్లా, వి. మాడుగుల మండలం , కేజే పురం గ్రామంలో, బాబు జగజీవన్ రావ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ఏడు గంటలకు ఘనంగా నిర్వహించారు. మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా సీనియర్ నాయకులు కండెల్లి వెంకటరావు మాట్లాడుతూ ఎస్సీలు ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ పోరాటం కోసం మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టాలని 30 సంవత్సరాల ఉద్యమం ఫలితంగా ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు తీర్పు మా అందరి జీవితాల్లో సంతోషాన్ని ఆనందాన్ని నింపిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆయన అడుగుజాడల్లో ప్రతి యువకులు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పాలాభిషాకాన్ని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ యోజన సేవా సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నం దాలి బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ కార్యకర్త బెన్నవోలు జగ్గ అప్పారావు, చిన్నం మాలి బాబు కొండారావు చిన్నం శంకర్ ,తాడి మాలి బాబు ,చిన్నం నూకరాజు, రాము ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెన్నవోలు పరదేశి నాయుడు,గ్రామ పెద్దలు సమక్షంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.